క్లుప్తంగా

కాంగ్రెస్ అభ్యర్థి లూథర్ ప్రచారం

నల్లజర్ల: కాంగ్రెస్ పార్టీ గోపాలపురం అసెంబ్లీ అభ్యర్థి మార్టిన్ లూథర్ ఆదివారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింగరాజుపాలెం, ఆవపాడు, మార్రెళ్లమూడి, ప్రకాశరావుపాలెం గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. ఆయన వెంట పీసీసీ ప్రధాన కార్యదర్శి జేష్ట సతీష్‌బాబు, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు ఫ్రాన్సిస్, మటపర్తి రామ్మోహనరావు, గన్నిన రామారాయుడు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

నిడదవోలు: పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక రోటరీ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా నీలం నాగేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బందారు రాంబాబు, కోశాధికారిగా శ్రీమంచి వీరవెంకట సత్యనారాయణలతో పాటు సంఘ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆమంచి ఆంజనేయ గురుస్వామి, కులపెద్ద నీలం గణపతి శ్రీనివాసరావు, పద్మశాలీల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ సిబ్బందికి శిక్షణ



మాట్లాడుతున్న ఆర్వో వెంకటరమణనాయక్

నిడదవోలు: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆర్వో వెంకటరమణనాయక్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బందికి ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ నియోజకవర్గంలో 451 మంది పీవోలు, ఏపీవోలు ఉన్నారన్నారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెంలోని వికాస్ జూనియర్ కళాశాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో సోమవారం ఉదయం 8 నుంచి పీవోలు, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణపై రెండవ దఫా శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం మధ్యాహ్నం1 గంట నుంచి అక్కడే పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తామని ఆర్వో వివరించారు. మున్సిపల్ కమిషనర్ రామ్‌భూపాల్‌రెడ్డి, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

రెండు మండలాల్లో నేడు తలారి ప్రచారం

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి తాళ్లపూడి మండలం గజ్జరం, తిరుగుమెట్ట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. అలాగే మధ్యాహ్నం మూడున్నర గంటల నుంచి కొవ్వూరు మండలం ధర్మవరం, ఐ.పంగిడి, దేచెర్ల గ్రామాల్లో ఆయన ప్రచారం కొనసాగుతుంది. కావున నియోజకవర్గ పరిధిలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఇటు ప్రజాదరణ.. అటు గ్రూపుల పోరు

- తలారికి సంక్షేమ పథకాల అండ
- బలహీన వర్గాల నుంచి ఆదరణ
- రాజీవ్‌కృష్ణ సారథ్యంలో వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు
- టీడీపీలో దళిత నేతలకు దక్కని ప్రాధాన్యం
- ముప్పిడికి కలిసి రాని కూటమి నేతలు
- కొవ్వూరు అసెంబ్లీ బరిలో పాత ప్రత్యర్థుల పోరాటం



కొవ్వూరు మండలం పెనకనమెట్టలో జనసేన, టీడీపీ నుంచి చేరిన నేతలతో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ



చాగల్లు మండలం ఊనగట్ల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కొవ్వూరు: ఒక వైపు వేసవి ఎండలు ఠారెత్తిస్తుంటే.... పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో రాజకీయాలు హీటెక్కాయి. ప్రజా సేవతో ఫ్యాన్ గుర్తు కొవ్వూరు అసెంబ్లీ ఓటర్లకు దగ్గరైంది. అదే సమయంలో ఏళ్ల తరబడి టీడీపీలో కొనసాగిన గ్రూపు తగాదాలు, ఆది నుంచి టిక్కెట్ ఆశించిన బలమైన అభ్యర్థిని పక్కన పెట్టడం ఆ పార్టీకి మైనస్‌గా మారాయి. మూడు ప్రధాన పార్టీలతో పాటు మూడు రిజిస్టర్డ్ పార్టీలు, ఐదుగురు స్వతంత్రులు కొవ్వూరు అసెంబ్లీ బరిలో తలపడుతున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులందరూ తారాస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థి తలారి వెంకట్రావు ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఆయన అభ్యర్థిత్వాన్ని అధిష్టానం ముందుగా ఖరారు చేయడం కలిసొచ్చింది. ఇంటింటి ప్రచారంతో ఆయన ఇప్పటికే ప్రజలకు దగ్గరయ్యారు. గత ఎన్నికల్లో గోపాలపురం నియోజకవర్గంలో ఇదే వెంకట్రావుపై పోటీ చేసి ఘోరంగా ఓడిన ముప్పిడి వెంకటేశ్వరరావుకు ఈసారి టీడీపీ కొవ్వూరు అసెంబ్లీ సీటు కేటాయించింది. వారిద్దరూ వరుసగా మూడోసారి ఎన్నికల బరిలో ప్రత్యర్థులుగా తలపడుతున్నారు. గత రెండు సార్లూ గోపాలపురం అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పోటీ పడగా, తాజాగా కొవ్వూరు నుంచి ఢీ కొంటున్నారు. ముప్పిడి అభ్యర్థిత్వంపై ఇక్కడి టీడీపీ శ్రేణుల్లోనే భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అత్యంత ప్రాధాన్యం కల్పించడంతో ఆయా వర్గాలు వైఎస్సార్ సీపీ పట్ల సానుకూలంగా ఉన్నాయి. నియోజకవర్గంలోని కొన్ని పేద కుటుంబాలకైతే గత ఐదేళ్లలో రూ.ఐదు లక్షల నుంచి రూ.ఏడు లక్షల వరకూ వ్యక్తిగత లబ్ధి చేకూరింది. మరోపక్క టీడీపీలోని గ్రూపు రాజకీయాలు, పొత్తులో ఉన్న మూడు పార్టీల నేతల మధ్య సమన్వయ లోపం వల్ల ఆ పార్టీ అభ్యర్థి వెంకటేశ్వరరావు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇతర అభ్యర్థులు చెప్పుకోదగిన ప్రభావం చూపే అవకాశం లేదు. పోటీ ప్రధానంగా వైఎస్సార్ సీపీ, టీడీపీ అభ్యర్థుల మధ్యే సాగుతుందనడంలో సందేహం లేదు.

వైఎస్సార్ సీపీలోకి జోరుగా వలసలు

నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీల శ్రేణులు భారీ ఎత్తున వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రాజీవ్‌కృష్ణ సారథ్యంలో సాగుతున్న వరుస చేరికలతో వైఎస్సార్ సీపీ బలం పుంజుకుంది. టీడీపీలోని గ్రూపు రాజకీయాల వల్ల మాజీ మంత్రి కేఎస్ జవహర్‌కు కొవ్వూరు టిక్కెట్ ఇవ్వకుండా పక్కన పెట్టారు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన వర్గీయులంతా ఒక్కొక్కరుగా ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి వైఎస్సార్ సీపీ గూటికి చేరుతున్నారు. తాళ్లపూడి మండలం తాడిపూడికి చెందిన తెలుగు యువత నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి నామా సురేంద్ర, టీడీపీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు అక్కాబత్తుల కరుణాకర్ టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్ సీపీలో చేశారు. వాడపల్లి, పెనకనమెట్ట, ఉనగట్ల, తాళ్లపూడి గ్రామాల్లో టీడీపీ, జనసేన పార్టీల నుంచి వందలాది మంది కార్యకర్తలు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు.

గోపాలపురంలో 37 వేలకు పైగా మెజారిటీ

గత ఎన్నికల్లో గోపాలపురంలో పోటీ పడినపుడు టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, తలారి వెంకట్రావుపై ఏకంగా 37,461 ఓట్ల తేడాతో ఘోర పరాజయం పొందారు. గత ఎన్నికల్లో కొవ్వూరులో వైఎస్సార్ సీపీ అభ్యర్థి తానేటి వనిత 25,248 ఓట్లు మెజార్టీలో ఘనం విజయం సాధించి బలమైన శక్తిగా ఎదిగింది. ఇలాంటి తరుణంలో ముప్పిడికి కొవ్వూరులో పోటీ అగ్ని పరీక్ష అనే చెప్పవచ్చు. కొవ్వూరులో ముప్పిడి ఓడిపోవడం ఖాయమంటూ ఆయనకు సీటు కేటాయించినపుడే మాజీ మంత్రి కేఎస్ జవహర్ హెచ్చరించారు. క్రమంగా నియోజకవర్గంలో పరిస్థితులు కూడా అలాగే ఉండడంతో టీడీపీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి.

ఎస్సీలపై కొనసాగుతున్న వివక్ష

తెలుగుదేశం, జనసేన పార్టీల్లో ఎస్సీ నేతలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదు. కేవలం చంద్రబాబు సామాజికవర్గం నేతలదే హవా. కూటమి రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి ఇటీవల కొవ్వూరులో నిర్వహించిన మూడు పార్టీల నియోజకవర్గస్థాయి ఉమ్మడి సమావేశానికి సైతం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టీవీ రామారావు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న మాజీ మంత్రి కేఎస్ జవహర్, ఆయన వర్గీయులు హాజరు కాలేదు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పురందేశ్వరి, ముప్పిడి వెంకటేశ్వరరావులు కొవ్వూరులోనే నివాసం ఉంటున్న జవహర్, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ టీవీ రామారావుల ఇళ్లకు మాత్రం వెళ్లలేదు. దీంతో టీడీపీలోని దళిత నాయకులు కూటమి నేతల తీరుపై మండిపడుతున్నారు. మరోపక్క జనసేన కొవ్వూరు సెగ్మెంట్‌లోనూ గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయి. ఇక్కడ ఆ పార్టీ నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మధ్య విభేదాలు ఇప్పటికే పలు మార్లు రచ్చ కెక్కాయి. ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా, జనసేన పార్టీ గ్రూపుల్లోనూ ఒకరిపై మరొకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు.ఏతా వాతా జనసేన నుంచి టీడీపీ అభ్యర్థికి ఆశించిన స్థాయిలో మద్దతు కూడా లభించని పరిస్థితి ఏర్పడింది.

వైఎస్సార్ సీపీకి బీసీల దన్ను

వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం ఎంపీ సీటును బీసీ అయిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు కేటాయించడం కూడా ఆ పార్టీకి కలసి వచ్చే అంశం. దీంతో ఈ లోక్‌సభ పరిధిలోని బీసీలందరూ వైఎస్సార్ సీపీ పట్ల సానుకూలంగా ఉన్నారు. ఈ ఫార్ములాతో ఆ పార్టీ గత సార్వత్రిక ఎన్నికల్లోనూ విజయాన్ని దక్కించుకుంది. బీసీ, రాజమహేంద్రవరంలో ప్రముఖ వైద్యుడైన డాక్టర్ గూడూరి శ్రీనివాస్ వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా ఉండడం కొవ్వూరు సెగ్మెంట్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావుకు మేలు చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఆర్యవైశ్యులు మా ఆత్మబంధువులు



ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

- ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- పట్టణంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

నిడదవోలు: ఆర్యవైశ్యులు వైఎస్సార్ సీపీకి ఆత్మబంధువులు వంటివారని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆ పార్టీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం పట్టణంలోని కిరణా మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ టీడీపీ మాదిరి జగనన్న ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఎలాంటి ఇబ్బందులూ కలిగించదన్నారు. అన్ని విధాలుగా వారికి సాయంగా నిలిచామన్నారు. మేలు చేసిన ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని కోరుకునే స్వభావం ఆర్యవైశ్యులదన్నారు. రూ.ఏడు కోట్ల వ్యయంతో పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి నుంచి గణేష్ చౌక్, గణపతి జంక్షన్ వరకు విస్తారమైన నాలుగు లేన్ల సీసీ రోడ్డు నిర్మించామన్నారు. దాంతో గతంలో గజం రూ.35,000 ఉన్న స్థలం రేటు ఇప్పుడు రూ.లక్షకు పెరిగిందన్నారు. నిడదవోలు ఆధునీకరణతో ట్రాఫిక్ సమస్య తీరి వ్యాపారాలు మరింతగా వృద్ధి చెందాయన్నారు. తన హయాంలో గంజాయి వ్యాపారులను, రౌడీలను, బ్లేడ్ బ్యాచ్‌లను పట్టణం నుంచి తరిమివేశానని శ్రీనివాస్‌నాయుడు అన్నారు. అదే గంజాయి, రౌడీ బ్యాచ్‌లు జనసేనలో చేరి పార్టీ కండువాలు కప్పించుకోవడం బాధగా ఉందన్నారు. తాను హైదరాబాద్‌లో ఉంటానంటూ కూటమి నేతలు చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. ఇంతవరకూ తాను ఎవరి వద్దా రూపాయి తీసుకోలేదని శ్రీనివాస్‌నాయుడు అన్నారు. సాఫ్ట్‌వేర్ వ్యాపారం చేసుకుంటూ ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. విపక్ష నేతల అసత్య ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కిరణా మర్చంట్స్ బిల్డింగ్ కార్యదర్శి పూసరపు సోమసుందరం, ప్రెసిడెంట్ బచ్చు సుమన్, కొండ ఫణీంద్ర, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ బచ్చు నాని, ఆర్య వైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జల్లూరి పుష్ప, కౌన్సిలర్లు చిలకల శారదాదేవి, ఆలమూరి భారతి, ఆర్యవైశ్య పెద్దలు ఆలమూరి రాజశేఖర్, చిలకల మల్లికార్జునరావు, మడిపల్లి భాస్కరం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే పేదలకు మేలు



చిక్కాల గ్రామంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు

- కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- చాగల్లు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం

చాగల్లు: వైఎస్సార్ సీపీకి ఓటు వేస్తే ప్రతి ఇంటికీ మేలు జరుగుతుందని ఎమ్మెల్యే, ఆ పార్టీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని చిక్కాల, చిక్కాలపాలెం, కలవలపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా వెంకట్రావు హామీ ఇచ్చారు. ఎన్నికల వేళ గ్రామాలకు వచ్చి బూటకపు హామీలిచ్చే తెలుగుదేశం నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ఒకటో తేదీ ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దే పింఛన్లు అందించామన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే తలారి వెంకట్రావుకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, సర్పంచులు కొయ్యే మణి, ఆకుల లక్ష్మి, సొసైటీ అధ్యక్షులు సుంకర రాయుడు, గూడపాటి శివ, సీనియర్ నాయకులు గూడపాటి హనుమంతరావు, ప్రత్తిపాటి రామచంద్రరావు, ఉప సర్పంచులు తాతా శ్రీహరి, కొండేపాటి హరినాథ్, ఎంపీటీసీ పిల్లి తిరుమలరావు పాల్గొన్నారు.

మేలు చేశాం.. మళ్లీ ఆదరించండి



వేలివెన్ను ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు



నిడదవోలు పట్టణంలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడికి మహిళల స్వాగతం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు
- నిడదవోలు పట్టణం, వేలివెన్ను గ్రామంలో ప్రచారం

ఉండ్రాజవరం: ప్రజలందరికీ మేలు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే, ఆ పార్టీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఆయన వేలివెన్ను గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ హయంలో అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమాన్ని అందించామన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు. మోసపూరిత హామీలతో ఎన్నికల వేళ వస్తున్న టీడీపీ కూటమి నేతలను అస్సలు నమ్మవద్దనారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శిరిగిన శివరాధాకృష్ణ, ముళ్లపూడి కేశవరావు, సొసైటీ అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ బ్రహ్మానందం, ఎంపీటీసీ సభ్యురాలు మల్లిపూడి పాప, పాకలపాటి వీరవెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు

నిడదవోలు: పేదల బంగారు భవిష్యత్తు కోసం వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు ప్రజలను కోరారు. పట్టణంలోని 01,24,25,26,27,28 వార్డుల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. అడుగడుగునా మహిళలు ఆయనకు హారతులు పట్టి విజయ తిలకం దిద్దారు. పార్టీ నాయకులు, యువత, కార్యకర్తలు మోటార్ సైకిళ్ల ర్యాలీతో ఆయనను అనుసరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ సీఎం జగన్ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. సీఎం జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబు కూటమి ఓటు వేస్తే పథకాలు ముగిసిపోతాయన్నారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు ముంగండి కృపానందం, మున్సిపల్ వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, కౌన్సిలర్లు ఎస్‌కే వజీరుద్దీన్, గోపిరెడ్డి శ్రీనివాస్, ఆకుల ముకుందరావు, తోలేటి ఝాన్సీ, పువ్వల రతీదేవి, మానుపాటి లక్ష్మి, నాయకులు ఎస్‌కే ఖాన్‌బాషా, గంగుల గోపియాదవ్, ఎండీ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో సంక్షేమ పాలన

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత
- రోడ్ షోగా పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



దేవరపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద రోడ్ షోలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత

దేవరపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందించారని వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని కృష్ణంపాలెం, ధుమంతునిగూడెం, కొత్తగూడెం, రామన్నపాలెం, అచ్చియపాలెం, బుచ్చియపాలెం, దేవరపల్లి గ్రామాల్లో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచార రోడ్ షో నిర్వహించారు. ఉదయం 8 నుంచి రాత్రి 11 గంటల వరకూ ఉత్సాహంగా ఈ ప్రచారం సాగింది. రాత్రి దేవరపల్లి బస్టాండ్ వద్ద నిర్వహించిన సభలో మంత్రి వనిత ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. సంక్షేమ పాలన మళ్లీ పొందాలంటే ఈ నెల 13న జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగనన్నను గెలిపించాలన్నారు. జగనన్న ప్రతినిధులుగా రాజమహేంద్రవరం లోక్‌సభ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. గ్రామాల్లో మంత్రి వనితకు పార్టీ శ్రేణులు, ప్రజలు హారతులిచ్చి బ్రహ్మరథం పట్టారు. దేవరపల్లి బస్టాండ్ వద్ద గ్రామస్తులు, పార్టీ నాయకులు ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా పూలజల్లు కురిపించారు. గ్రామాల్లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు మంత్రి వనిత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రచారంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, సర్పంచులు కడిమి వీరకుమారి, శ్రీరంగం రామలక్ష్మి, కూచిపూడి బుల్లారావు, పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ, మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ గారపాటి రమాదేవి, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు సత్తి జగదీశ్వరరెడ్డి, కామిశెట్టి , పల్లికొండ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం సాగాలంటే జగనన్నే రావాలి



డి.ముప్పవరంలో ఎన్నికల ప్రచారంలో నిర్వహిస్తున్న వరుణ్‌సాయి

నిడదవోలు రూరల్: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడి కుమారుడు వరుణ్‌సాయి అన్నారు. మండలంలోని డి.ముప్పవరం, జీడిగుంట గ్రామాల్లో ఆ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడికి మద్దతుగా వరుణ్‌సాయి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు నాగిరెడ్డి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బూరుగుపల్లి చిన్నారావు వర్ధంతి

ఉండ్రాజవరం: వైఎస్సార్ సీపీ నాయకుడు బూరుగుపల్లి చిన్నారావు 8వ వర్ధంతిని ఉండ్రాజవరంలో ఆదివారం నిర్వహించారు. బీఎస్సార్ యూత్, వైఎస్సార్ సీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ పార్టీ కార్యాలయంలో చిన్నారావు చిత్ర పటానికి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఉండ్రాజవరం గ్రామానికి చిన్నారావు చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో సర్పంచ్ మెండే వెంకట్రావు, ఎంపీటీసీ గాడి కృస్టఫర్, సొసైటీ అధ్యక్షుడు సంకురాత్రి సుబ్బారావు, నాయకులు కర్షెళ్ల శ్రీనివాసరావు, మట్టా సూర్యప్రకాష్, యల్లమిల్లి నారాయణ, లంక పూర్ణచంద్ర రావు, దోనేపూడి సుధాకర్, ఈ.సత్యకృష్ణ పాల్గొన్నారు.

Format C-1

(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:
(As per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India & Anr.)

Name and address of Candidate: **TALARI VENKATA RAO**,H.NO. 4-5-16/2A, VEGI VAARI VEEDHI, KOVVUR, E.G. DISTRICT

Name of Political Party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of the Election: **General Elections of Legislative Asseembly, A.P. State-2024**

Name of Constituency: **54-KOVVUR (S.C) ASSEMBLY CONSTUENCY,A.P**

I, Sri. **TALARI VENKATA RAO** S/oT.YESU DAS a candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

SL. No	Name of the Court	Case No & Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	JCJ Court, Bhimadole.	FIR No. 208 /2020, Dwaraka Tirumala, Town P.s.	Pending	448,506 r/w 34 IPC With the help of A1 to A12 trespassed into the complaint house and as caught and brought out the complainant and her family members as if threatening to kill the complaint if enters the house for the family dispute
2	JCJ Court, Bhimadole.	FIR No. 215 /2018, Dwaraka Tirumala, Town P.s.	As per the orders SDPO Vide C.No: 627/SDPO-E/Reference /MF/ 2021, Dt.31.08.2021 the said FIR was cancelled as "Mistake of Fact"	143,188, r/w 149 IPC 32 PA 1861 Talari Venkat Rao and some others violated the orders promulgated by VRO, all accused create obstruction to the traffic and create nuisance and inconvenience to the public on Dwaraka Tirumala to Bhimadole

Sd/- **(TALARI VENKATA RAO)**,54-KOVVUR (S.C) ASSEMBLY CONSTUENCY, A.P